RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665

7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 149 గురువారం, మార్చి 27 2025, పేజీలు - 4 వెల : 2/-


https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

# బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్

## అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

**హైదరాబాద్,మార్చి26:** బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరి



పోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచి దనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మి.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు.

# రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

## అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి26:** రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డు దారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు- ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్‌ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు.

# ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు



**హైదరాబాద్, మార్చి26:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ప్రధాన సబ్జెక్టు పరీక్షలు మార్చి 20వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవగా మార్చి 25తో అన్ని పరీక్షలు ముగిశాయి. తొలుత కొన్ని ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లడంతో హల్‌చల్ చేసినా ఆ తర్వాత సజావుగానే పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో అక్కడక్కడా కొందరు విద్యార్థులు కాపీ కొడుతూ డీబార్ అయినప్పటికీ సింహభాగం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇక ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది.

## అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం

# కేటీఆర్ వర్సెస్ భట్టి



**హైదరాబాద్, మార్చి26:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుం టున్నారంటూ.. స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.




## 14 ఏళ్లలో 81శాతం తగ్గిన నక్సల్స్ హింస

**న్యూఢిల్లీ,మార్చి 26:** గడచిన 14 ఏళ్లలో దేశంలో నక్సల్ హింస 81 శాతం తగ్గిందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ బుధవారం రాజ్యసభకు తెలిపింది. 2010 నుండి 1,936 సంఘటనలతో గరిష్టస్థాయిలో ఉందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రారు నేడు రాజ్యసభలో మాట్లాడుతూ.. 2024లో నక్సల్ వయెలెన్స్ సంఖ్య 374కి తగ్గిందని అన్నారు. పౌరులు, భద్రతా దళాలు మరణాల సంఖ్య 2010లో 1,005గా ఉంటే.. 2024కి 150కి తగ్గింది.

# భద్రాచలంలో కుప్పకూలిన ఆరందతస్థుల భవనం

## ఇద్దరు మృతి..పలువురికి గాయాలు



**భద్రాద్రి కొత్తగూడెం,మార్చి 26:** భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పంచాయతీ ఆఫీసు దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ ఆరంతస్తుల భవనం కుప్పకూలిపోయింది. భవనంలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది.. ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. జేసీబీలతో శిథిలాలను తొలగిస్తున్నారు. మృతదేహాలను వెలికితీసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఇంటి యజమాని శ్రీపతి శ్రీనివాస్ రావు పారిపోయాడు. ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఇంటి యజమాని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్థుల భవనం ఒక్కసారిగా నేలమట్టం అయ్యింది. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయారని అనుమానిస్తున్నారు. వెంటనే పోలీసులు బృందాలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. భవనం కింద చిక్కుకుని పలువురు మృతి చెందినట్లు సమాచారం. భద్రాచలం పట్టణంలోని సూపర్ బజార్ సెంటర్‌లో ఆరంతస్తుల మేర స్లాబ్ నిర్మాణం చేపట్టి వదిలేశారు. ఈ భవనం బుధవారం మధ్యాహ్నం హఠాత్తుగా కుప్పకూలింది. భవనం కూలిపోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పాత భవనంపైనే మరో నాలుగు అంతస్తులు నిర్మిస్తుండగా ప్రమాదం జరిగింది. నిర్మాణంలో లోపాల వల్లే ఘటన జరిగినట్టు అధికారులు భావిస్తున్నారు. నిర్వాహకులు ట్రస్ట్ పేరుతో విరాళాలు సేకరించి భవన నిర్మాణం చేపట్టారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఐటీసీ నుంచి క్రేన్లు, పొక్లెయిన్లు రప్పిస్తున్నారు. కూలిన భవనం పక్కనే ఓ ఆలయం కూడా నిర్మిస్తున్నారు.

# తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

## శాంతిభద్రతలపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,మార్చి26:** శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ పోలీసులు రూ.185 కోట్లు బాధితులకు వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు. ఆనాడు కేసులను నమోదు చేయకుండా బాధితులను భయపెట్టించారు.. కానీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో మేం చేతల్లో చూపించామని అన్నారు. పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మిస్తున్నామని.. రంగారెడ్డి జిల్లా మంచిరేవులో ఈ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు.

## ఉప ఎన్నికల ప్రచారంపై

# సిఎం ఘాటు వ్యాఖ్యలు

### సిఎం వ్యాఖ్యలపై అసెంబ్లీలో బిఆర్ఎస్, ఎంఐఎం ఆందోళన



**హైదరాబాద్,మార్చి26:** తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం సుప్రీం కోర్టులో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలా మాటాడుతారని ప్రతిపక్ష బీఆర్ఎస్, ఎంఐఎం సభలో ఆందోళనకు దిగాయి. స్పీకర్ పోడియం ఎదుట బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. కోర్టు పరిధిలో ఉన్న ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై సీఎం సభలో ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. వెంటనే కలగజేసుకున్న మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపక్షాల నిరసనలను తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి కోర్టు తీర్పు గురించి మాట్లాడలేదని.. కేవలం ఫిరాయింపుల విషయంలో గతంలో మాదిరిగానే వ్యవహరిస్తామని అన్నారని వివరణ ఇచ్చారు.

## భూభారతి కాదు..భూహారతి అన్న పల్లా

# భూభారతిపై వాడీవేడి చర్చ

**హైదరాబాద్,మార్చి26:** తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి



అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజే శ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు. ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నే వాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బిఆర్ఎస్ ధరణ పేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యమ్నాయంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

### అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు



**హైదరాబాద్,మార్చి26:** అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు.తెలంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్‌లో ఉన్నారని లేదంటే.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# స్విమ్స్ కార్మికులకు వేతనాలు పెంచాలి...వివక్ష వీడాలి: సీఐటీయూ





**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**టీటీడీ పరిపాలన భవనం ముందు స్విమ్స్ కార్మికుల భారీ ధర్నాలో కందారపు మురళి డిమాండ్ స్విమ్స్ కార్మికుల కు వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కారం చేయాలని బుధవారం ఉదయం స్విమ్స్ ఆసుపత్రి నుండి కార్మికులు ప్రదర్శనగా టీటీడీ పరిపాలన భవనం వద్దకు చేరుకుని అక్కడ మధ్యాహ్నం ధర్నా నిర్వహించారు.ధర్నా అనంతరం టీటీడీ జేఈవో వీర బ్రహ్మం కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ధర్నా ను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ స్విమ్స్ ఆస్పత్రి ఏర్పడినప్పటి నుండి నేటి వరకు పనిచేస్తున్న కార్మికుల కు వేతనాలు పెంచటం లేదని, సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రభుత్వాలు మారుతున్నా, అధికారు లు మారుతున్నా, కార్మికుల జీవితాలు వారి తలరాతలు మాత్రం మారడం లేదని అన్నారు. గతంలో స్విమ్స్ ఏర్పడినప్పుడు ఉద్యోగాల్లో వార్డు బాయులుగా చేరిన వీరిని శానిటేషన్ కార్మికులుగా పేరు మార్చడం వల్ల వీరికి శాపంగా మారిందని అధికారులు చేసిన తప్పులకు కార్మికులు బలవుతున్నారని అన్నారు.శానిటేషన్ పేరు పెట్టడంతో మిగిలిన విభాగాల వారికి అన్ని రకాల సౌకర్యాలు వర్తిస్తున్నాయని జీతాలు పెరుగుతున్నాయని,వీరికి మాత్రం ఎటువంటి సౌకర్యాలు వర్తించటం లేదని చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళదీయాల్సి వస్తుందని అన్నారు. అధికారులు చేసిన తప్పులను అధికారులే సరిదిద్దుకోవాలని వీరికి శానిటేషన్ పేరు తీసి వార్డ్ బాయ్స్ గా మార్చాలని డిమాండ్ చేశారు.పని భారం నుండి కార్మికులకు మినహాయింపు ఇవ్వాలని కార్మికులతో అన్ని పనులు చేయించడం, ఊడవటం మొదలు ఆపరేషన్ థియేటర్లో అన్ని పనులు వరకు వీరి దగ్గరే చేయిస్తూ తీవ్ర పనిభారం మోపుతున్నారని నిర్దిష్టమైన పనిని కేటాయించడం లేదని వీరికి నిర్దిష్టమైన పనిని కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో మూడుసార్లు స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళనలు నిర్వహించినా స్వయంగా డైరెక్టర్ చర్చల్లో పాల్గొని సమస్యలపై హామీ ఇచ్చినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, టీటీడీ స్విమ్స్ సమన్వయంతో కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, సిఐటియు తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్ ఇరువురు మాట్లాడుతూ స్విమ్స్ గతంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పుడు టీటీడీలోకి విలీనం చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని, వేతనాలు పెరుగుతాయని కార్మికులందరూ ఆశపడ్డారని దానికి భిన్నంగా ప్రభుత్వం నుండి టీటీడీలోకి విలీనం చేసిన తరువాత పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టుగా వీరి పరిస్థితి అయిందని అన్నారు. టీటీడీ స్విమ్స్ పై స్విమ్స్ టీటీడీ పై ఒకరి ఒకరు దాట వేసుకుంటూ సమస్యను పక్కదారి పట్టిస్తున్నారని పరిష్కారం చేయడం లేదని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి, కార్మిక శాఖకు, టీటీడీ ఈవో కు లేఖలు పంపినా పరిష్కారం కాలేదని టీటీడీ పరిపాలనా భవనం ముందు నిరసన కార్యక్రమం చేపడుతున్నామని, ఎప్పటికైనా టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్య పట్ల సానుకూలంగా వ్యవహరించి పరిష్కారం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జేఈవో వీర బ్రహ్మం కు కార్మికుల సమస్యలపై ఆరు మందితో కూడిన సిఐటియు బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జేఈవో వెంటనే ఈ సమస్యల పట్ల చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి సుబ్రహ్మణ్యం పి బుజ్జి ఆర్ లక్ష్మి పి మునిరాజా జి వాసు స్విమ్స్ కార్మికుల యూనియన్ కార్యదర్శి రవి అధ్యక్షులు సూరి కోశాధికారి మారి ముత్తు నాయకులు గోపి వేలు వెంకటేష్ విజయలక్ష్మి సుబ్రహ్మణ్యం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న, రేణుక ఎల్లమ్మకు పట్నాలు సమర్పణ సందడి నెలకొన్న ఆలయ వాతావరణం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 26,మార్చ్ :**మల్లన్న దేవాలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పెద్దగుండవెల్లి గ్రామ శివారులోని అటవి క్షేత్రంలోని వెలసిన రేణుక ఎల్లమ్మ , ఓజోల మల్లికార్జున స్వామికి ఘనంగా పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవ వేడుకతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.బుధవారం తెల్లవారు జామున దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి, తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి, తొర్నాల, అప్పనపల్లి, హాసన్ మీరాపూర్ గ్రామ ప్రజలు గుండంలో స్నానాలు ఆచరించి ఆలయ ప్రాంగణంలో ఒగ్గు కళాకారులతో పట్నాలు వేసి మల్లన్న స్వామికి, రేణుక ఎల్లమ్మకి నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యులు పత్రిక విలేకర్లతో మాట్లాడారు.200 ఏళ్ళ చరిత్ర ఉన్న ఈ ఆలయాన్ని పురావస్తు శాఖ అధికారులు ఆనవాళ్లు గుర్తించాలన్నారు.ఏళ్ళ చరిత్ర ఉన్న ఈ ఆలయానికి భక్తులు ప్రతి శ్రావణ మాసం వచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుంటే సకల సౌభాగ్యలు కలుగుతాయన్నారు.ఈ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి సౌకర్యాన్ని, విద్యుత్ ఏర్పాటు చేసి ఆలయాన్ని దాతలు, గ్రామస్తుల సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రతి యేటా ఈ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి, నక్కల దామోదర్ రెడ్డి,పంజా సత్యనారాయణ,మాజీ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి,సద్ది మహిపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ పరికి రవి గౌడ్,అప్పనపల్లి కొండి రాజిరెడ్డి, ఎంపీటీసీ చిత్ర లావణ్య యాదగిరి,చిన్ని సంజీవరెడ్డి చిత్రా తిరుపతి, పోశాద్రి,కొంద్ర యాదగిరి,కొర్ల మల్లేశం, వివిధ గ్రామాల ప్రజలు, ఒగ్గు కళాకారులు ధరణి సత్తయ్య, మహేందర్, కనకయ్య,లింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన గజ్వేల్ ఆత్మ కమిటీ





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటైన ఆత్మ కమిటీ బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో కమిటీ చైర్మన్గా బయ్యారం మల్లారెడ్డి, డైరెక్టర్లు గా 25 మంది ప్రమాణ స్వీకారం చేసారు. ఇందులో భాగంగా కొండపాక మండలం లోని జప్తి నాచారం గ్రామానికి చెందిన పబ్బోజు వీరబ్రహ్మం , మర్పడగా గ్రామానికి చెందిన ఆకారం సరోజ,కొండపాకకు చెందిన దుంపలపల్లి శ్రవణ్ లకు డైరెక్టర్లుగా అవకాశం లభించింది. ప్రమాణ స్వీకార అనంతరం వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రైతులకు అందాల్సిన సబ్సిడీలు కావచ్చు, వ్యవసాయ అనుబంధ ప్రోత్సాహ కాలుగావచ్చు సరైన పద్ధతిలో అందేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. అధికారంలో లేనప్పుడు పార్టీ పట్ల అంకుటిత భావంతో కష్టపడి పని చేసినందుకు, మమ్మల్ని గుర్తించి ఈ పదవులు అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్యులు కొండ సురేఖ, దామోదర్ రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లాఅధ్యక్షులు కొండపాక విజయ్ కుమార్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడానికి కృషి చేస్తామని తెలిపారు.

# వివాహ ప్రపంచం మ్యారేజ్ మధ్యవర్తులు సేవా సమితి తెలంగాణ అండ్ ఆంధ్ర



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 26:** 3-26-2025 నా జరిగిన వివాహ ప్రపంచం మ్యారేజి మధ్యవర్తుల సేవా సమితి ఆంధ్ర అండ్ తెలంగాణ బయోడేటా మేళా ప్రోగ్రాం సభ అధ్యక్షులుగా షేక్ ఆదాము గారి ఆధ్వర్యంలో జరిగింది.తెలంగాణ అండ్ ఆంధ్ర అధ్యక్షులు షేక్ పీర్ అహ్మద్ గారు ముఖ్య అతిథిగా వచ్చి ప్రసంగించినారు. వధూవరుల తల్లిదండ్రులు మీడియేటర్స్ అయినా మనలను నమ్మి వారి పిల్లలు బయోడేటాలు మన చేతిలో పెట్టినారు, గనుక వారికి తగిన విధంగా న్యాయం చేకూర్చాల్సిన బాధ్యత మన మీడియేటర్స్ పైనే ఉందని చాలా చెప్పడం జరిగింది. ఇంకా కొన్ని విషయాలు కూడా చర్చించారు వధూవరులు ఇచ్చు కమిషన్లు ఇచ్చే అవకతవకలు జరుగుతున్న కారణమున పాబోయినారు. ఈ సభకు వైస్ ప్రెసిడెంట్ ముట్టేపల్లి సురేష్ కుమార్ సెక్రెటరీ మక్కిన సురేష్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రెటరీ చిన్ని గారు గౌరవ అధ్యక్షులు గంట సత్యవతి గారు ఇంకా కొందరు హాజరైనారుగాను.

# సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మ భిక్షం పేరు పెట్టాలి

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక ):**తెలంగాణ చరిత్ర పురుషుడు, సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మం బిక్షం పేరును ఈ జిల్లాకు పెట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో బొమ్మ గాని ధర్మం భిక్షం 14వ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగాన నిలవడమే కాకుండా ఆ తరువాత సూర్యాపేట కేంద్రంగా బడుగు బలహీన వర్గాల వారి పిల్లల కోసం అలాగే అగ్రవర్ణాల్లో ఉన్న నిరుపేదల పిల్లల కోసం హాస్టల్ ఏర్పాటు చేసి తన దగ్గర చిల్లి గవ్వలేకపోయినా విరాళాల రూపంలో నిధులు సేకరించి హాస్టలు నిర్వహించిన ఘన చరిత్ర ధర్మంబిక్షం ది అని వరుసగా మూడుసార్లు మొదట సారి సూర్యాపేట నుంచి రెండవసారి నకిరేకల్ నుంచి మూడవ సారి నల్గొండ నుంచి వివిధ ప్రాంతాలనుంచి శాసనసభ్యుడిగా గెలిచిన అరుదైన రికార్డు ధర్మం ది అని ఆయన గుర్తు చేశారు. రెండుసార్లు నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా ప్రజా సమస్యలను రైతాంగ సమస్యలను పార్లమెంటులో వినిపించారని రెండవ పర్యాయం 570 మంది అభ్యర్థులతో పోటీపడి ఘన విజయం సాధించిన మహత్తర చరిత్ర ధర్మ బిక్షానిది అని ఆయన గుర్తు చేశారు.గీత పనివారాల హక్కుల కోసం,,ఈనాడు గీత కార్మికులు అనుభవిస్తున్న ప్రమాద బీమా సౌకర్యం ఆయన పోరాటం వలన సాధించబడ్డదని గీత కార్మికుల పెన్షన్లు కల్లు నుంచి నీరా తయారు చేయాలని వృత్తిని పరిశ్రమగా గుర్తించాలని ఆయన చేసిన సేవలు నేడు గీత కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు.కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకల రాజు శ్రీను గీతా పరివార సంఘం నాయకులు కొప్పు లక్ష్మీనారాయణ, చామకూరి వీరయ్య గౌడ్ ముత్యాల భాస్కర్ బెల్లంకొండ గోవిందు గౌడ్ కొమర్రాజు వెంకట్ దోరేపల్లి వెంకటేశ్వర్లు బత్తిని శ్రీనివాస్ మొగరాల ఉదయ్, యరమాద శేఖర్, బొల్లేపల్లి శ్రీనివాస్ ఆకుల జగతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# స్నేహితురాలు కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**ఇటీవల మూడు రోజుల క్రితం మండలంలోని దుద్దెడ గ్రామానికి చెందిన పిల్లి సుజాత భర్త రాజనర్సింహ అనారోగ్య కారణాలవల్ల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దుద్దెడ ఎస్ఎస్సి 2007/08 బ్యాచ్ మిత్రులు స్నేహితురానికి కుటుంబానికి అండగా మేమున్నామని 21 వేల 300 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అన్ని బంధాల కన్నా స్నేహబంధం గొప్పదని స్నేహితులు ఆపదలో ఉంటే ఆదుకునే వాడే నిజమైన స్నేహితులు అని వారన్నారు. తమ వంతు స్నేహితురాలు కుటుంబానికి భవిష్యత్తులో కూడా తన వంతు సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఆదుకుంటామని సానుభూతి తెలిపారు. అనంతరం నిరుపేద కుటుంబం కాబట్టి దాతలు ఉంటే వారి స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక సాయం చేయగలరని కోరారు.

# నవోదయ కి ఎంపికైన చెల్లూరు విద్యార్థి..సి. తనుష్



**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం:**ఏర్పేడు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చెల్లూరు లో చదువుతున్న విద్యార్థి తనుష్ ఇటీవల జరిగిన నవోదయ పాఠశాలల ప్రవేశ పరీక్ష రాసి నవోదయ పాఠశాలకు 6 వ తరగతి ప్రవేశానికి ఎంపిక అయ్యాడని ప్రధానోపాధ్యాయులు శశి ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు .ప్రభుత్వ పాఠశాలలో చదివినటువంటి విద్యార్థి నవోదయ పాఠశాలకు ఎంపిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు ప్రేమలత, దయాకర్ విద్యార్థిని మరియు ప్రోత్సహించిన ఉపాధ్యాయులు శశి ప్రకాష్ , వెంకట రమణలను అభినందించారు.

# కళాశాల విద్యార్థుల కడుపు నింపే దానికి బియ్యం వితరణ!



**సత్తుపల్లి, ,మార్చి26, మన ప్రజాప్రతినిధి న్యూస్:-**ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో (జేవిఆర్) విద్యార్థుల కడుపు నింపడానికి నిర్వహిస్తున్న మధ్యాహ్నభోజన కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ లు బుదవారం 05 క్వింటాల సన్నబియ్యాన్ని వితరణ చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి మరియు మధ్యాహ్న భోజన కమిటి సభ్యులకు అందజేశారు.మట్టా దంపతులకు కళాశాల ప్రిన్సిపాల్ కమిటి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన దీప



**ప్రజా ప్రతినిధి రేణిగుంట మండలం:**రేణిగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీఎంగా వి.దీప బుధవారం బాధ్యతలు చేపట్టారు. సామాన్య బదిలీల్లో భాగంగా ఈమె వెంకటగిరి నుండి రేణిగుంట ఏపిఎంగా నియమితులయ్యారు. గతంలో ఈమె చిత్తూరు గుడిపాల యాదమర్రి పాకాల వరదయ్యపాలెం వడమాల పేట వెంకటగిరి లలో విధులు నిర్వహించిన అనుభవం ఉంది. గతంలో రేణిగుంట లో పనిచేసిన జ్యోతి తిరుపతి కి బదిలీపై వెళ్ళారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





**మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ :**దక్షిణకాశి గా ప్రసిద్ధిగాంచిన కుడవెల్లి రామలింగేశ్వర స్వామి వారి పుణ్య క్షేత్రంలో స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌ.శ్రీ. బక్కి వెంకటయ్య,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో సీసీ రోడ్డు పనుల ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వెంకటయ్యమాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించేలా అభివృద్ధికి తోడ్పడుతామని,ఆలయ చైర్మన్ మరియు అర్చకులు కోరిన పలు అభివృద్ధి పనులకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటయ్యతో పాటు,నాయకులు జన్నారెడ్డి,భూంపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్, ఆలయ కమిటీ చైర్మన్,ప్రజాప్రతినిధులు,నాయకులు,ఆలయ అర్చకులు,గ్రామస్తులు,పలువురు ఉన్నారు.

## ఘనంగా చెరుకు శీనన్న రథసారథి జన్మదిన వేడుకలు



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 26:**మెదక్ జిల్లా చేగుంట లో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి రథసారథి సయ్యద్ సల్మాన్ జన్మదిన వేడుకలు చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ మొజామిల్, మహేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల్ యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, బాస రాజు, అబ్బు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం డ్రైవర్ కు గాయాలు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 26:**మెదక్ జిల్లా చేగుంట 44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది నిజామాబాద్ నుండి హైదరాబాద్ కు వెళ్తున్న లారీ, ముందు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెనుకనుండి ఢీకొట్టడంతో డ్రైవర్‌కి తీవ్ర గాయాలు అయ్యాయి, ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోయారు,వెంటనే స్పందించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న చేగుంట ఎస్సై డీసీఎం డ్రైవర్ ను బయట తీశారు,తీవ్ర గాయాలతో ఉన్న డ్రైవర్ శ్రవణ్ కుమార్‌ను 108 వాహనంలో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిక తరలించారు

## యూసుఫ్ పూర్ గ్రామ రైతులకు తీరనున్న ప్రయాణ కష్టాలు



**మనప్రజాప్రతినిధి//రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మెటల్ రోడ్ల నిర్మాణం తో ప్రయాణికులకు ఇబ్బందులు తీరుతాయాని నల్లంపల్లి సొసైటీ సభ్యుడు రమేష్ కుమార్ పాటిల్ అన్నారు. మండలం లోని యూసుఫ్ పూర్ గ్రామం లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మెటల్ రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏళ్లుగా బురద దారులతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విషయాన్నీ రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజానర్సింహా దృష్టికి తీసుకువెళ్ళమన్నారు. రూ. కోటి నిధులతో మెటల్ రోడ్ నిర్మాణ పనులు మంజూరు చేశారన్నారు.రోడ్ల నిర్మాణం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించించిందన్నారు. అందులో భాగంగా మంత్రి ఆదేశాలతో రోడ్ ల నిర్మాణాలు శరవేగంగా చేపట్టినట్లు తెలిపారు. మెటల్ రోడ్ నిర్మాణంతో రాయికోడ్, కప్పాడ్, ధర్మపూర్ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు, ఆ మార్గాల్లో పొలం పనులకు వెళ్లే రైతుల ఇబ్బందులు తీరుతాయాన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి,భద్రప్ప, సంజీవయ్య,మాజి సర్పంచ్ ఖాజా మియా,కార్యకర్తలు మొగులయ్య, కుమార్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాటికి నివాళులు అర్పించిన మాజీ ప్రజాప్రతినిధులు!

**వేంసూరు,మార్చి26,మన ప్రజాప్రతినిధి న్యూస్:-**ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని దూళ్ల కొత్తూరు గ్రామానికి చెందిన సీనియర్ బి.ఆర్.ఎస్. నేత,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సన్నిహితులు ఉప్పలపాటి సుబ్బయ్య ఈ నెల 19 న అనారోగ్యంతో మరణించిన విషయం పాఠకులకు విదితమే. బుధవారం అమ్మపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మేడా రమేష్ బాబు, మాజీ ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, ఉప్పలపాటి కృష్ణయ్య,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కంటే వెంకటేశ్వరరావు,కార్యదర్శి మారోజు సురేష్,మండల నాయకులు కారుమంచి వెంకటేశ్వరరావు,విస్సంపల్లి మోహన్‌రావు,జాలిపర్తి నాగేశ్వరరావులు ఉప్పలపాటి చిత్ర పటానికి పూలమాల,పుష్పాలు వేసి ఘననివాళులు అర్పించారు.అనంతరం ఎంపిపి పగుట్ల



వెంకటేశ్వరరావు,మారోజు సురేష్,కంటే వెంకటేశ్వరరావులు

మాట్లాడుతూ పార్టీ కోసం,ప్రజలకోసం అంకిత భావంతో సుబ్బయ్య పనిచేశారని కొనియాడారు.పార్టీ కార్యక్రమంలో వయ స్సును సైతం లెక్కచేయకుండా యువకునిలా క్రియాశీలకంగా పాల్గొనే వారని అలాంటి ఆదర్శాన్ని గులాబీ కార్యకర్తలు అలవ ర్చుకొని బి.ఆర్.ఎస్. బలోపేతానికి రానున్న కాలంలో పని చేయాలని అన్నారు సుబ్బయ్య తమ పార్టీ నేతలతోనే కాకుండా ఇతర పార్టీ నేతలతో కూడా ఎంతో సౌమ్యంగా వుంటూ చిరున వ్వుతో పలకరించే మృదు స్వభావి అని ఉప్పలపాటి కృష్ణయ్య తెలిపారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు మరిచిన కాంగ్రెస్ :చలమాల విఠల్ రావు (సీపీఎం జిల్లా కమిటి సభ్యులు)

### హామీలు అమలు కోరితే అక్రమ అరెస్టులా!

**పెనుబల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 26:**ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అధికారం చేపట్టిన తరువాయి మరిచారని సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు ఆరోపించారు.బుధవారం ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల పరిధిలోని వి.ఎమ్.బంజర పట్టణంలో గల చలమాల సూర్యనారాయణ భవనంలో సీపీఐ(ఎం) మండల కమిటి సభ్యులు చిమట విశ్వనాథం అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశంలో పాల్గొన్న విఠల్ రావు మాట్లాడుతూ గద్దె నెక్కి ఏడాది దాటినా ఆరు గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. హామీలపై స్పష్టమైన హామీ ఇవ్వకుండా అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తుంటే తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని




చట్టబద్ధంగా,శాంతియుతంగా హైదరాబాద్‌లో ఆందోళనలు చేస్తున్న ఆశాలను,వి.ఓ.ఏ.లను అడ్డుకొని మహిళలని చూడకుండా ఈడ్చుకెళ్లి అరెస్టులు చేయడం హేయమైన చర్య అని తక్షణమే రేవంత్ రెడ్డి సర్కారు క్షమాపణ చెప్పాలని విఠల్ డిమాండ్ చేశారు.అంతే కాకుండా అసంఘటిత రంగంలో పని చేస్తున్న ఆల్ హమాలీ,బిల్డింగ్,ఫుట్ పాత్, టైలరింగ్, రవాణా కార్మికుల సమస్యలపై,వి.ఆర్.ఏ.ల సమస్యలపై చలో ఇందిరా పార్క్ కు వెళ్లకుండా అన్ని మండలాల్లో అరెస్టులు చేసి ఉద్యమాలను అడ్డుకోవాలని చూస్తే అంతకన్నాబలంగా ఆందోళ నలు చేసి కార్మికులు తమ సత్తా చూపించారని అయినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. అను నిత్యం బాధిత ప్రజలను చైతన్యం చేసి ప్రజా సంఘాల నాయకత్వంలో పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో :-సిపిఐ(ఎం) మండల కార్య దర్శి గాయం తిరుపతిరావు,డివిజన్ కమిటీ సభ్యురాలు మిట్టపల్లి నాగమణి,మండల కమిటీ సభ్యులు కండే సత్యం,తడికమళ్ళ చిరంజీవి,భూక్యా ప్రసాద్,చిలకా రామ చంద్రుడు,నల్లమల్లఅరుణ్‌ప్రతాప్,చలమాల నరసింహారావు, గుడిమెట్ల బాబు పాల్గొన్నారు

# మంగోలుకు చేరుకున్న కోటి తలంబ్రాల సేకరణ బృందం






**మన ప్రజాప్రతినిధి//కొండపాక మండల్:**మొదటిసారిగా మా గ్రామానికి తలంబ్రాలు రావడం అదృష్టంమన్నారు ప్రజలు కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న 300 మంది మంగోల్ సీతారాముల కళ్యాణంలో గోటితో వలిచిన తలంబ్రాలను వాడడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి భద్రాచలంలో జరగనున్న సీతారాముల కళ్యాణానికి వడ్లను గోటితో వలచి 250 కిలోల తలంబ్రాలను అందించాలనే సంకల్పంతో గజ్వేల్ కు చెందిన శ్రీరామ కోటి భక్త సమాజం ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తిరుగుతూ తలంబ్రాల సేకరణకు పూనుకుంది. బుధవారం కుకునూర్ పల్లి మండలం మంగోలు గ్రామానికి బుధవారం చేరుకున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు తోపాటు భక్త బృందాన్ని మంగోలు గ్రామస్తులు మేళా తాళాలు,భాజ భజంత్రిలతో, రామనామ స్మరణ చేస్తూ భక్తిశ్రద్ధలతో ఎదుర్కొని పురవీధుల నుండి గ్రామంలో ఉన్న హనుమాన్ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నడుమ సుమారు 300 మంది భక్తులు గోటితో తలంబ్రాలను వలిచి సంస్థకు అందించారు. ఈ సందర్భంగా రామరాజు భక్తులతో




రామనామ స్మరణ చేయిస్తూ భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి జెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొడకండ్ల పవన్ కుమార్ శర్మ, ఆలయ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసం పై ముఖ్యమంత్రికి లేఖ రాసిన బైరి ప్రవీణ్ కుమార్



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా:**రాజీవ్ యువవికాసంలో సాంకేతిక సమస్యలను అనగా పూర్వం కార్పొరేషన్ లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను వెబ్ సైట్ లో ఇంతకుముందే నమోదు చేసుకున్నట్టుగా చూపిస్తూ, మరియు కొన్ని యూనిట్లకు ఒక్కో కార్పొరేషన్ లో వేరువేరుగా యూనిట్ విలువలు ఉన్నందున ఇలాంటి సాంకేతిక లోపాలను లేదా సమస్యలను పరిష్కరించి, “లా” ఆఫీసుకు యూనిట్ విలువ పెంచాలని 3లక్షలనుండి 8లక్షలకు పెంచి ఇవ్వాల్సిందిగా కోరుతూ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ, అడ్వకేట్ బైరి ప్రవీణ్ కుమార్ తేదీ 20-3-2025 రోజున సిద్దిపేట కలెక్టర్ గారికి తేదీ 25-3-2025 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారికి మరియు ముఖ్యమంత్రికి లేఖ ద్వారా అభ్యర్థించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సిద్దిపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సమస్యను ఎదుర్కొంటున్న కొందరు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



BAIRI PRAVEEN KUMAR
ADVOCATE M.A., LL.B.,
DCC LEGAL CELL GENERAL SECRETARY, SIDDIPET
38th Ward Incharge

Date ......

సమస్యలను పరిష్కరించి ప్రజలకు ముఖ్యంగా యువతకు ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను సమగ్రంగా చేరవేసే విధంగా చూడగలరని నా యొక్క ప్రార్థన

3. అంతేకాకుండా SC & ST లకు కారు మరియు ట్రాక్టర్ యూనిట్లను జతచేయగలరు.


4. లా ఆఫీస్ యూనిట్ విలువ ప్రతి కార్పోరేషన్ లలో రూ.8,00,000/- లకు పెంచవలసిందిగా విజ్ఞప్తి

ఇట్లు
బైరి ప్రవీణ్ కుమార్


Copy to:
1. SRI ANUMULA REVANTH REDDY GARU, THE CHIEF MINISTER OF TELANGANA.
2. Sri BATTI VIKRAMARKA GARU, MINISTER OF FINANCE, TELANGANA
3. ALL CORPORATION SECRETARIES
4. DISTRICT COLLECTORE, SIDDIPET.

Office of the CHIEF MINISTER
25 MAR 2025
Govt. of Telangana, Sectt. Hyderabad

# 1-2-119, Mochigally, SIDDIPET - 502 103. (T.G.)
Cell : 9346904008



BAIRI PRAVEEN KUMAR
ADVOCATE M.A., LL.B.,
DCC LEGAL CELL GENERAL SECRETARY, SIDDIPET
38th Ward Incharge



BAIRI PRAVEEN KUMAR
ADVOCATE M.A., LL.B.,
DCC LEGAL CELL GENERAL SECRETARY, SIDDIPET
38th Ward Incharge

సమస్యలను పరిష్కరించి ప్రజలకు ముఖ్యంగా యువతకు ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను

Copy to:
1. SRI ANUMULA REVANTH REDDY GARU, THE CHIEF MINISTER OF TELANGANA.
2. Sri BATTI VIKRAMARKA GARU, MINISTER OF FINANCE, TELANGANA
3. ALL CORPORATION SECRETARIES
4. DISTRICT COLLECTORE, SIDDIPET.

# ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం నర్సంపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎల్ ఆర్ ఎస్ క్రింద క్రమబద్దీ కరణకు చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు, లే అవుట్ల క్రమబద్ధీకరణ ఈ నెల 31తో ముగుస్తున్నందున దరఖాస్తు దారులు త్వరిత గతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ప్లాట్ల క్రమబద్దీ కరణకు వచ్చిన దరకాస్తు దారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొగా అధికారులు బాగా స్పందిస్తున్నారని వారు తెలిపారు. నర్సంపేట మునిసిపల్ పరిధిలో 5732 మంది దరకాస్తూ చేసుకోగా 2271 క్రమ బద్దీకరణకు మంజూరు చేయగా,293మంది ఫీజు చెల్లించా రని,186 మందికి క్రమబద్దీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సదావకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోనే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంధ్య,టిపిఓ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణ కు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమాలు పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణ కు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గంజాయి కేసులతో పాటు గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిసిపి షేక్ సలీమా మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, వినియోగించే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా హాళ్ల లో కూడా మత్తు పదార్థాల నియంత్రణకు స్లైడ్స్ వేసే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ఎప్పటి కప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో పాటు విస్తృత ప్రచారం చేపట్టేందుకు క్రీడా, ఇతర రంగాలలోని సెలబ్రిటీలతో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారాన్ని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డీఎంహెచ్ఓ అప్పయ్య, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధి హామీ సామాజిక గ్రామ సభలు పూర్తి




**పెన్ పహాడ్ మార్చి 26 ప్రజాప్రతినిధి:**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15 విడత సామాజిక తనిఖీ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 21 నుండి 26 వరకు నిర్వహించిన గ్రామసభలు గత రెండు రోజులుగా జరుగుతున్న వివిధ గ్రామాల్లో ఇంటింటి సర్వే పూర్తి అయ్యి బుధవారం చేపట్టిన గ్రామసభల తో వివిధ గ్రామాలలో సర్వే పూర్తి అయినది. ఉపాధి హామీ సంబంధించిన సోషల్ ఆడిటు సభ్యులు వివిధ గ్రామాలలో ప్రజల నుండి వాస్తవాలు తెలుసుకుంటూ ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో ఉపాధి హామీ పనుల వివరాలను ప్రజలకు 2023 ఏప్రిల్ ఒకటి నుండి 2024 మార్చి 14 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై జరిగిన సోషల్ ఆడిట్లో గ్రామస్తులకు వివరాలు అధికారులు ప్రజలకు వివరించినారు. గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఇచ్చిన వివరాలను అధికారులు పూర్తి వివరాలను సేకరించినారు. గ్రామపంచాయతీలో వివిధ అభివృద్ధిల పనుల కోసం పంచాయతీరాజ్ నుండి ఎలాంటి మస్టర్లు రాలేదని రికార్డులు చూపించినారు. మొబైల్ యాప్ ద్వారా సీనియర్ మేట్లు హాజరు నమోదు చేస్తున్నారని దీంతో అక్రమాలు జరుగుతున్నాయని మెట్లు చేసిన చిన్న చిన్న పొరపాట్లకు ఫీల్డ్ అసిస్టెంట్ ను బాధ్యులను చేయటం సరికాదని వివిధ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు అధికారులకు వివరించినారు. మండల అధికారులు సర్వే సంబంధిత అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు ఉపాధి హామీ పనులను పర్యవేక్షిస్తూ జరుగుతున్న పనులను పరిశీలిస్తూ గుర్తిస్తున్నారని వివిధ గ్రామాల ప్రజలు అధికారులకు తెలిపినారు. వివిధ గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గడ్డపారలు, పారలు, టెంకెలు, ఇవ్వక కొన్ని ఏళ్లు గడుస్తున్నాయని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకుపోయినారు. కొంతమంది వివిధ గ్రామాలలో నివాసం ఉండని వారు తమకు హాజరులు వేస్తా లేదని వివిధ గ్రామాలలో గ్రామసభలలో అల అలజడి సృష్టించారు. మంగళవారం జరిగిన దుబ్బ తండ గ్రామసభలో పొరపాటు జరిగాయని కొంతమంది తెలిపిన వివరాలను అదే గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్ ను వివరణ కోరగా గ్రామంలో లేని కొందరు హాజరు వేస్తాలేదని ఫీల్డ్ అసిస్టెంట్ పై తప్పుడు ఆరోపణలు చేశారని, కొంతమంది సీనియర్ మెట్లు చేసిన పొరపాటును ఫీల్డ్ అసిస్టెంట్ ను బాధ్యులుగా చెయ్యడం సరికాదన్నారు. పెన్ పహాడ్ మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో మండల అభివృద్ధి అధికారి జన్జనాల వెంకటేశ్వర రావు, ఏపీవో రవి, పంచాయితీ కార్యదర్శులు నాగరాజు, శివ నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ ఏక స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, డి ఆర్ పి మౌనిక, వి ఎస్ ఏ రాణి మామిడి లక్ష్మి సి ఓ సరోజన వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# పార్లమెంట్ లో త్రిభువన్ సహకార విశ్వ విద్యాలయ బిల్లుపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

### దేశ వ్యాప్తంగా సహకార రంగ విస్తరణకు శాటిలైట్ క్యాంపస్ లు అవసరం
### సహకార రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శాటిలైట్ క్యాంపస్ లను ప్రోత్సహించాలి




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**సహకార రంగంలో సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చని ఇందులో నైపుణ్యం కోసం విశ్వ విద్యాలయాల స్థాయి సంస్థలను నెలకొల్పడం హర్షనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. త్రిభువన్ సహకార విశ్వ విద్యాలయ బిల్లు పై బుధవారం ఎంపీ డా.కడియం కావ్య పార్లమెంట్ లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సహకార రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా శాటిలైట్ క్యాంపస్ లను ప్రోత్సహించాలని వరంగల్ ఎంపీ సూచించారు. లోక్‌సభలో త్రిభువన్ సహకార విశ్వ విద్యాలయ బిల్లు ఆశా కిరణాలతో పాటు అనిశ్చితిని కూడా తెస్తోందని, వరంగల్ రైతులు, సహకార కార్మికుల సంక్షేమం కోసం దీనిని జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని ఆమె అన్నారు. గుజరాత్ లోని ఆనంద్ లో ఈ విశ్వ విద్యాలయం ఏర్పాటు సహకార రంగంలో శిక్షణ, పరిశోధనకు ఊతమిస్తుందని, అయితే వరంగల్ రైతులకు ఇది అందు బాటులో ఉంటుందా అని ఎంపీ ప్రశ్నించారు. ఇర్మాను విశ్వ విద్యాలయంగా మార్చడం సానుకూల మైనప్పటికీ, గ్రామీణ భారత అవసరాలకు ఇది ఎలా సరిపోతుందని ఎంపీ డా.కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో శాటిలైట్ క్యాంపస్‌లు, మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయా లని ప్రతిపాదించారు. సహకార ఉద్యోగుల సామర్థ్యం కోసం 5 ఏళ్ల కార్యాచరణ ప్రణాళిక, 50% గ్రామీణ కార్మికులకు శిక్షణ, 10 ప్రాంతీయ కేంద్రాల ఏర్పాటు వంటి లక్ష్యాలను బిల్లులో చేర్చాలని డా. కావ్య కోరారు. “వరంగల్ కాకతీయ వారసత్వం సామూహిక పురోగతిని నేర్పింది. ఈ బిల్లు చిన్న రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. సమానత్వ దీప స్తంభంగా ఈ బిల్లు ఉపయోగపడాలి ” అని పేర్కొన్నారు. సహకార లభ్యత, సమ్మిళిత భావన, పారదర్శకత కోసం ఈ బిల్లును సమర్థవంతం గా రూపొందించాలని సభను కోరారు. “గ్రామీణులకూ ఉపకరించే సహకార బిల్లు కోసం వరంగల్ చూస్తోంది, తెలంగాణ ఎదురు చూస్తోంది” అని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు.

# జే.వి.ఆర్ ఓసి మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జి గా ఖాజా మొయినుద్దీన్ నియామకం



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 26:** సత్తుపల్లి సింగరేణి జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ జె.వి.ఆర్ ఓసి ఐఎన్టియుసి మైనింగ్ స్టాప్ ఇంచార్జిగా కాజా మొయినుద్దీన్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. సమిష్టి కృషితో ఉద్యోగులందరితో కలిసిమెలిసి ఉండి సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మైనింగ్ స్టాప్ ఇంచార్జిగా నియమించుటకు సహకరించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ,ఫిట్ సెక్రటరీ రామారావు మరియు కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ నాయకులకు , సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అని తెలియజేశారు.

# యవ్వనంగా కనిపించే చర్మం కోసం బెస్ట్ యాంటీ ఏజింగ్ ఫుడ్స్ ఇవే..!

చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచుకోవాలంటే సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే కొన్ని ప్రత్యేకమైన ఆహారాలు చర్మానికి తేమ, మృదుత్వాన్ని అందిస్తాయి. ఈ ఆహారాలు వయసు పెరిగినా చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా ఉంచుతాయి. ముడతలు రాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచే బెస్ట్ ఫుడ్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.మటన్ ఎముకల నుంచి తయారయ్యే బోన్ సూప్ కొల్లాజెన్‌ను ఎక్కువగా కలిగి ఉంటుంది. ఇది చర్మానికి తేమను అందించి, దృఢంగా ఉండేలా చేస్తుంది. ఇందులో ఉండే ఖనిజాలు, ప్రోటీన్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రోజూ కొంత మోతాదులో బోన్ సూప్ తీసుకుంటే చర్మం యవ్వనంగా ఉంటుంది.స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, బ్లాక్బెర్రీ, రాస్బెర్రీ వంటి బెర్రీ పండ్లలో విటమిన్ C, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి చర్మంలోని కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి ముడతలను నివారిస్తాయి. ఇవి రోజూ తింటే చర్మానికి తగినంత పోషకాలు అందుతాయి.బ్రోకోలీలో విటమిన్ C, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని మృదువుగా ఉంచి కాలానికి ముందే వృద్ధాప్య లక్షణాలు కనబడకుండా చేస్తుంది. దీన్ని సలాడ్‌గా, కూరగా తీసుకోవచ్చు.ఉసిరికాయలో విటమిన్ C అధికంగా ఉండటం వల్ల ఇది శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఉసిరికాయ రసం తాగడం లేదా పచ్చడిగా తీసుకోవడం వల్ల చర్మం తాజాగా కాంతివంతంగా ఉంటుంది.సిట్రస్ ఫలాల్లో ముఖ్యమైనదైన ఆరెంజ్‌లో విటమిన్ C, సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరానికి అవసరమైన కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజూ ఒక ఆరెంజ్ తినడం వల్ల చర్మం మృదువుగా అందంగా ఉంటుంది.గుడ్డులోని ప్రోటీన్, అమైనో యాసిడ్లు కొల్లాజెన్ ఉత్పత్తిని మెరుగుపరచి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. గుడ్డు తెల్లసొనను తినడంతో పాటు ముఖానికి ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు.బాదం, వాల్నట్స్, చియా సీడ్స్, ఫ్లాక్స్ సీడ్స్, గుమ్మడి గింజలు వంటి సీడ్స్‌లో హెల్తీ ఫ్యాట్స్, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతాయి. ఈ ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకుంటే వయసు పెరిగినా కూడా చర్మం తాజాగా, మృదువుగా, యవ్వనంగా కనిపిస్తుంది.

# గుడ్డు పెంకుల వల్ల ఎన్ని బెనిఫిట్స్‌ో.. ఇది తెలిస్తే వీటినెప్పుడూ పారేయరు..



పనికిరానివిగా భావించి పారవేసే అనేక వస్తువులు కూడా అనేక ప్రయోజనాలను కలిగి ఉంటాయి. అలాంటి వాటిలో గుడ్డు పెంకులు కూడా ఒకటి. ఇందులో అధిక మొత్తంలో కాల్షియం ఉండటం వల్ల, ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇది జుట్టుని మందంగా, బలంగా పెంచడంలో జుట్టు కుదుళ్లను పోషించడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. గుడ్డు పెంకుల్లో ప్రోటీన్, మెగ్నీషియం, పొటాషియం మరియు భాస్వరం వంటి పోషకాలు కూడా ఉంటాయి, ఇవి ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడానికి అవసరం.గుడ్డు పెంకుల్లో ఉండే కాల్షియం జుట్టు రాలడాన్ని నివారించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. గుడ్డు పెంకులలో ఉండే పోషకాలు తల చర్మం పీహెచ్ విలువను సమతుల్యం చేయడంలో చుండ్రును నివారించడంలో సహాయపడతాయి. తల చర్మం నుండి చనిపోయిన చర్మ కణాలను తొలగించడానికి గుడ్డు పెంకులను ఉపయోగించడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి వాటిని ఆరోగ్యంగా ఉంచడానికి గుడ్డు పెంకులను ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం

**గుడ్లు, కొబ్బరి నూనె:**కొబ్బరి నూనె ఒక సహజ మాయిశ్చరైజర్. గుడ్డు పెంకులను కొబ్బరి నూనెతో కలిపి రాయడం వల్ల జుట్టు ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఎందుకంటే గుడ్డు పెంకుల్లో జుట్టు ఆరోగ్యానికి తోడ్పడే ఖనిజాలు ఉంటాయి. ఈ రెండూ జుట్టు కుదుళ్లను ఉత్తేజపరచడంలో సహాయపడతాయి మరియు జుట్టు రాలడం సమస్యను తొలగిస్తాయి. దీని కోసం, 1 టేబుల్ స్పూన్ గుడ్డు షెల్ పౌడర్ తీసుకొని, 2 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెతో కలపండి. ఈ మిశ్రమాన్ని మీ తలకు అప్లై చేసి మసాజ్ చేయండి. 30 నిమిషాల తర్వాత సున్నితంగా కడగాలి. మీరు దీన్ని వారానికి ఒకసారి చేయవచ్చు.

**గుడ్డు పెంకులు, షాంపూ:**షాంపూలో 2 టేబుల్ స్పూన్ల గుడ్డు పెంకుల పొడి వేసి బాగా కలపండి. మీరు దీన్ని సాధారణ షాంపూతో కడగవచ్చు. దీని తరువాత మీరు కండిషనర్‌ను కూడా ఉపయోగించవచ్చు. ఇలా చేయడం వల్ల తలకు పోషణ లభించి జుట్టు బలంగా పెరుగుతుంది.

**గుడ్డు పెంకు, కలబంద:**టేబుల్ స్పూన్ గుడ్డు పెంకు పొడి మరియు 2 టేబుల్ స్పూన్ల కలబంద జెల్ కలిపి బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని మీ తల మరియు జుట్టుకు అప్లై చేయండి. 30 నిమిషాల తర్వాత మీ జుట్టును గోరువెచ్చని నీటితో కడగాలి. వారానికి రెండుసార్లు ఇలా చేయడం వల్ల తల చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు జుట్టు బలం మరియు ఆకృతి మెరుగుపడుతుంది.

**గుడ్డు పెంకులు ఆలివ్ నూనె:**టేబుల్ స్పూన్ గుడ్డు పెంకు పొడిని 2 టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెతో కలపండి. ఈ మిశ్రమాన్ని మీ తలకు అప్లై చేసి 10 నిమిషాలు మసాజ్ చేయండి. 30 నిమిషాల తర్వాత మీరు తేలికపాటి షాంపూతో కడగవచ్చు. ఇలా కనీసం వారానికి ఒకసారి చేయడం వల్ల జుట్టు పెరుగుదల పెరుగుతుంది. ఉపయోగించే ముందు, గుడ్డు పెంకులను బాగా కడిగి ఎండలో ఆరబెట్టాలి. తరువాత బాగా రుబ్బుకోవాలి. దీని కోసం మీరు మిక్సర్ లేదా బ్లెండర్ ఉపయోగించవచ్చు. తరువాత దానిని శుభ్రమైన, గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేయండి. దీనిని తేమ ప్రత్యక్ష సూర్యకాంతి నుండి దూరంగా ఉంచాలి. మీరు దానిని ఉపయోగించే ముందు బ్యాక్టీరియా లేకుండా చూసుకోవాలి.